



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం

పేజీలు 8


# అట్టహాసంగా కోటిరెడ్డి, తిరుపతమ్మల ప్రమాణ స్వీకారం

- తెలుగు తమ్ముళ్ల భారీ ర్యాలీ
- స్వామి, సత్య జోడి అదుర్స్
- కూటమిపై మాట్లాడే అర్హత వైసిపికి లేదు
- ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్
- ప్రజలకిచ్చిన హామీలన్నీ విజయవంతంగా అమలు చేశాం
- సూపర్ సిక్స్ అమలుపైనా మీ పాదయాత్ర
- గతంలో రాష్ట్ర రహదారులపై పక్క రాష్ట్రాల్లో జోకులు
- కూటమి ప్రభుత్వంలో 20 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు
- యువగళం పాదయాత్రలో కొండెపిలో రోడ్ల పరిస్థితి స్వయంగా చూశా
- భవిష్యత్తులో రహదారుల అభివృద్ధికి సహకరిస్తా
- పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పటికీ అన్యాయం జరగదు
- దీనికి ప్రత్యక్ష నిదర్శనం కర్ణ కోటిరెడ్డి, తిరుపతమ్మ దంపతులే
- మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, స్వామి, ఎమ్మెల్యేలు, దామచర్ల సత్య






సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. శనివారం సింగరాయకొండ లో కొండేపి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక పాకల రోడ్డు వద్ద నుండి రాష్ట్ర మంత్రులు, జిల్లా శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ బాణ సంచాల పేలుస్తూ సభా ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ వ్యవహరించారు. ముందుగా కొండేపి మార్కెట్ యార్డ్ చైర్మన్, కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు వస్తాయనే దానికి నిదర్శనం ప్రస్తుత మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన కర్ణ తిరుపతమ్మ, కోటిరెడ్డి నిదర్శనం అన్నారు. అనతి కాలం నుండి పార్టీని నమ్ముకుని పార్టీ కోసం కష్టపడి పని చేశారని ఆయన తెలిపారు. అత్యధిక అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సాధ్యమైందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో 2 లక్షల కోట్ల రూపాయలు ఉన్న అప్పును, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొమ్మిది లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని రావణకాండగా మార్చారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీల న్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో మహిళలందరూ రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు


మిగతా 6లో


# రైతు పక్షపాతి సీఎం చంద్రబాబు



- రైతు అభ్యున్నతి కోసం పనిచేసే నాయకుడు చంద్రబాబు
- అన్నదాత బాగుంటేనే దేశం బాగుంటుంది
- కూటమితోనే స్వర్ణాంధ్ర సాధ్యం
- అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం
- ఉత్సాహంగా ట్రాక్టర్ల ర్యాలీతో రైతు సంబర సభ
- ర్యాలీలో ట్రాక్టర్ నడిపిన డాక్టర్ లక్ష్మి, డాక్టర్ సాగర్
- 300 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టిన రైతులు




5 లో...




# అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతే సీఎం చంద్రబాబు ధ్యేయం

- మహిళలను ప్రోత్సహించడంలో ఎన్టీఆర్, చంద్రబాబులు కృషి
- పని చేసే మహిళలకు ఆర్థిక చేయూతనందించేలా స్త్రీ శక్తి
- ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అంటేనే మహిళా పక్షపాతి అని మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు గతంలో స్వర్గీయ నందమూరి తారక రామా రావు నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారని నాడు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చి మహిళలను గౌరవించిన పార్టీ తెలుగుదేశం అని నేడు మహిళల ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసే మహిళలను ఆర్థికవంతులుగా తయారు చేసిన నాయకుడు చంద్రబాబు అని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి


మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సర్దార్ గౌతులచ్చన్న సేవలు మరువలేనివి: జి.గంగాధర్ గౌడ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివని, వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్ అన్నారు. శనివారం, సర్దార్ గౌతమ్ లచ్చన్న జయంతి సందర్భంగా బాపట్ల చీల్ రోడ్ లోని ఆయన విగ్రహానికి ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్ పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు, కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గౌతు లచ్చన్న సేవలు అపూర్వమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం అనేక కష్టాలు, జైలు జీవితం గడిపిన ఆయన నేటి తరానికి స్ఫూర్తిదాయకుడని అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన ప్రజా నాయకుడని ఆయన గుర్తుచేశారు. సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్యం సాధనలో చేసిన కృషికి గాను వారి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలి పారు. బాపట్ల ఆర్డీవో గ్లోరియ మాట్లాడు తూ గౌతు లచ్చన్న స్పూర్తితో నేటి యువత ముందుకు సాగాలని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, డీపీవో ప్రభాకర్, డిఆర్డిఏ పీడీ శ్రీనివా సరావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కూచినపూడిలో గౌతు లచ్చన్న జన్మదిన వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సర్దార్ గౌతు లచ్చన్న జన్మదిన వేడుకలు శనివారం మండలంలోని కూచినపూడి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొర్రావారిపాలెం సర్పంచ్ కేసన ముత్యాలమ్మ సోమయ్యలు, మరియు కూచినపూడి పరపతి సహకార సంఘ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్), టిడిపి నాయకుడు బొర్రా సాంబయ్య, కేసన శ్రీనివాసరావు పాల్గొని గౌతు లచ్చన్న చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించి కేకును కత్తిరించారు. ఈ కార్యక్రమంలో కేసన వెంకట పడిమియా, ఉప్పాల సత్యనారాయణ, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, కేసన మధు, లుక్కు సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి యూత్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గాయం



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గాయం శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శనివారం అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో కొనసాగుతూ ఉన్నారు. ఈయన స్వస్థలం తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామం. ఈ సందర్భంగా గాయం మాట్లాడుతూ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తనపై ఎంతో నమ్మకంతో నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డికి, అలాగే నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రజలు తిరిగి జగన్ ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి గాయం శ్రీనివాస రెడ్డి అన్నారు.



## సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పాలాభిషేకం

రేపల్లె, మేజర్‌న్యూస్: సర్దార్ గౌతు లచ్చన్న జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసిపూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో తనదైన శైలిలో ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించిన గొప్ప నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్నని కొనియాడారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు(జి.ఎస్)మాట్లాడుతూ దేశం గర్వించదగిన వ్యక్తుల్లో గౌతు లచ్చన్న ముందంజలో ఉంటారని అలాంటి నాయకుని అడుగుజాడల్లో నడవల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెనిగళ్ళ సుబ్రమణ్యం, చెన్ను నాగమల్లేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మేకా రామకృష్ణ, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు,జీవి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ తెలుగు యువత అధ్యక్షుని జన్మదిన వేడుకలు





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సమాజంలో సేవ చేయడానికి కృషి చేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ అన్నారు శుక్రవారం పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్ జన్మదిన పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు చేసుకుంటూ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు పెచాలని ఆలోచన రావడం గర్వించదగ్గ విషయం అన్నారు ప్రతి ఒక్కరూ తమ సంతోషాలతో పాటు పక్కవారి సంతోషం గురించి కూడా ఆలోచించడం సమాజంలో మంచి వాతావరణాన్ని సృష్టిస్తుందని ఆయన అన్నారు. పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు శివప్రసాద్ వారి సేవా దృక్పథంతోనే వారి అడుగుజాడల్లో నడుస్తూ తన వంతుగా తాను ఎదుటి వ్యక్తికి సహాయం చేయాలి అనే ఆలోచన తోనే పండ్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశా మన్నారు. రానున్న కాలంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగు యువత ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలుగు యువత అధ్యక్షులు నాగూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం మురహరిరావు, పంతాని ప్రేమలత, మంత్రి అనగాని వ్యక్తిగత సహాయ కులు ధర్మతేజ, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వేణు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి గొట్టిపాటి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎస్ఐ

రేపల్లె, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా కలెక్టర్ వెంకట మురళీ కృష్ణ, బాపట్ల చీరాల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, కొండయ్య ఈ ప్రశంసా పత్రాన్ని ఎస్ఐకి అందించారు. ఈ సందర్భంగా డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు , పట్టణ సి. ఐ మల్లికార్జున రావు, సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల అధికారులు సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



## ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న వెలుగు ఏ.పి.ఎం పిచ్చయ్య

మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలో వెలుగు ఏపీఎంగా పనిచేస్తున్న పిచ్చయ్య ఉత్తమ పురస్కారానికి ఎంపికైనారు. ఈ ఉత్తమ పురస్కారాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ దామోదర్, చేతుల మీదుగా అందుకున్నారు. శుక్రవారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన అధికారులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీలు ఉత్తమ పురస్కారాలు అందజేశారు. ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న పిచ్చయ్యకు అధికారులు, పలు పార్టీ నేతలు, మండలంలోని ప్రజలు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో పాలన సాగిందని పుల్లలచెరువు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ అన్నారు. దేశంలో మరే రాష్ట్రం లోనూ అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ గా కూటమి ప్రభుత్వం చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రజలకు, ప్రపం చంలోని తెలుగువారందరికీ 'కూటమి ప్రభుత్వ ంలో సంక్షేమానికి సాటి లేదు అభివృద్ధికి అడ్డులేదు.. సుపరిపాలనకు పోటీ లేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్‌టైం రికార్డు' అని అభివర్ణిం చారు. అర్చకుల వేతనాలను రూ.15 వేలు, దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25వేలు పెంచి ఇచ్చారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కూటమి ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కల్లుగీత కార్మికులకు 10శాతం మద్యం షాపులు, మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20వేల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చారన్నారు. గుంతలు లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఇమామ్‌లకు రూ.10వేలు, పాస్టర్లకు 5వేల చొప్పున గౌరవవేతనం ఇచ్చార న్నారు.అలాగే పల్లెల్లో ఉపాధిహామీ పథకం ద్వారా సీసీ రోడ్లు చేశారని చెప్పారు.ఇలా చెప్పిన ప్రతి హామీని అమలుచేస్తూ నెరవేర్చు కుంటూ వస్తున్నారని పయ్యావుల ప్రసాద్ అన్నారు.

## కలెక్టర్‌తో ప్రశంసాపత్రం అందుకున్న డిబిఆర్సీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అణగారిన వర్గాల ప్రజల హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం బాపట్ల జిల్లాలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ఆ సంస్థ ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్ దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బాపట్ల, చీరాల, వేటపాలెం, కారెంచేడు మండలాలతో పాటు భట్టిప్రోలు, కొల్లూరు మండలాలలోని లంక గ్రామాలలో ఎంపిక చేసిన ప్రాంతాలలో డిబిఆర్సి పనిచేస్తుందని ఈ సేవలు ప్రజలకు చేరువ చేసేందుకు జిల్లా కలెక్టర్ జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులు ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు. తమ కృషిని గుర్తించి జిల్లా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రం మంచి ఉత్సాహాన్ని నింపిందని భవిష్యత్తులో మరింత బాధ్యతతో మెరుగైన సేవలు పేద ప్రజలకు అందించేందుకు డిపిఆర్సి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

## అంబేద్కర్ కాలనీ స్వచ్ఛ ఆంధ్రలో సిఐ అస్సాను, ఎస్ఐ శివబసవరాజు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమంలో ఆ కాలనీలోని మురుగు కాలువలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అసాన్, ఎస్ఐ శివ బసవరాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ అస్సాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాలనీ లోనివారి ఇంటి ముందు ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేసుకోవాలని దోమలు ఈగలు వాలకుండా చూసుకు న్నప్పుడు రోగాల బారిన పడకుండా ఉండగలరని ఆయన అన్నారు.

# మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంలో ప్రకాశం ఏపిఎస్ఆర్టీసీ చిత్తశుద్ధితో పనిచేస్తుంది





-గుర్తింపు కార్డులేక పోయిన ప్రతి మహిళ ఉచిత ప్రయాణానికి అర్హులారాలే
-ఘాట్‌రోడ్‌లో కూడా ఫ్రీ టిక్కటే
- ఆర్ఎం ఎం సత్యనారాయణ

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంలో ప్రకాశం ఏపిఎస్ ఆర్టీసీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆర్ ఎం ఎం సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోను సందర్శించి ఉచిత ప్రయాణంపై మహిళలతో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. జిల్లా కేంద్రంలో మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, పొదిలి డిపోలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఫ్రీ బస్సును ప్రారంభించారన్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు 2567 మంది మహిళలు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. గుర్తింపు కార్డులేక పోయిన మహిళ అయితే ఉచిత ప్రయాణికి అర్హురాలేనని ఒక వారం రోజులపాటు గుర్తింపు కార్డుల గురించి పెద్దగా పట్టించుకోమని పేర్కొన్నారు. ప్రతి ఆర్టీసీ డిపోలో మరుగుదొడ్లు, మంచినీటి వంటి సౌకర్యాలు ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందన్నారు. ఘాట్ రోడ్డులో కూడా మహిళలు ఫ్రీగా ప్రభుత్వం నిర్ణయించిన బస్సుల్లో ప్రయాణించవచ్చు అని తెలిపారు. అనంతరం ఆయన ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడారు. ప్రతి మహిళా ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని కొరారు. కార్యక్రమంలో ఆర్టిసి డిఎం శంకర్రావు, సిఐ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, రైతు బాంధవుడు, కార్మిక శ్రేయోభిలాషి స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం అని పలువురు కొనియాడారు. శనివారం బిసి కార్పొరేషన్ కార్యాలయంలో 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిసి కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్, బీసీ సంక్షేమం శ్రీ జంపాణి రామచంద్రయ్య, స్టేట్ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ అధ్యక్షతన స్థానిక గౌడ నేతలతో కలిసి సర్దార్ గౌతు లచ్చన్నగారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వల్లభభాయ్ పటేల్ తరువాత స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న గౌరవం పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు, ఉద్యోగులు ఎండ్లూరి చిట్టిబాబు, సిబ్బంది, బిసి వెల్ఫేర్ సిబ్బంది, గౌడ ప్రజా నాయకులు అయిన జంపాణి రామచంద్రయ్య, స్టేట్ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ అంజయ్య, రాఘవులు, పి. చింతయ్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహకారం అందించాలని ఆలోచనతో కూరాకు ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ విజయవాడ కూరాకు వెంకట్ ఆధ్వర్యంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 1260 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, ప్రతి క్లాసులో ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు జామెంట్రీలు ప్రైజులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మన మండలంలోని మహామదాపురం గ్రామానికి చెందిన కూరాకు వెంకట్ విజయవాడలో స్థిరపడి మన మండలంలో విద్యార్థినీ విద్యార్థులకు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ఎంఈఓ గుర్రం పెద్దిరాజు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని మన కూరాకు వెంకట్ లాంటి మంచి మనసున్న పెద్దలు ముందుకు వచ్చి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దోసపాటి బ్రహ్మంగౌడ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌లో హిస్టిరోస్కోపి పరీక్షలు

**సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు**




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిజిహెచ్‌లో తొలిసారిగా హిస్టీరోస్కోపీ పరీక్షలు తొలిసారిగా అందుబాటులోకి వచ్చాయని జిజిహెచ్‌లో గైనిక్ విభాగంలో వైద్యులు ఈ ఘనత సాధించినట్టు జిజిహెచ్ సూపరెంటెండెంట్ డా. మాణిక్యరావు, గైనిక్ విభాగం హెచ్‌వోడి డా. సంధ్యా రాణి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విషయాలను వెల్లడించారు. పెద్ద నగరాలు, లేదా అత్యాధునిక పరికరాలు అందుబాటులో వుండే ప్రదేశాల్లో మాత్రమే ఈ హిస్టీరోస్కోపీ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడు జిజిహెచ్‌లో వచ్చిన ఈ పరికరం మహిళలకు వరం లాంటిదని వీరు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెంట్ హైస్టెరోస్కోపీ గురించి వివరాలు వెల్లడించారు. హిస్టీరోస్కోపీ అనేది ఒక ప్రత్యేక మైన పరీక్ష, చికిత్స పద్ధతి. దీనిలో హిస్టీరోస్కోప్ అని పిలిచే చిన్న కెమెరా లాంటి పరికరాన్ని గర్భాశయంలోకి ప్రవేశపెట్టి, గర్భాశయాన్ని లోపల నుంచి స్పష్టంగా చూసే అవకాశం ఉంటుంది. ఈ పరీక్షలకు కత్తిపోటు అవసరం లేదు అని, ఒకేసారి పరీక్షా చికిత్స సాధ్యం అవుతుంది అన్నారు. పరీక్షా జరిగిన రోజే పేషంట్ ఇంటికి వెళ్లిపోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులను అభినందనలు తెలిపారు.

## ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



పంగులూరు, మేజర్‌న్యూస్: చిన్ని కృష్ణుని అల్లరులు, స్వామివారి లీలలను గుర్తు చేసుకుంటూ శ్రీకృష్ణుని రూపదారుణలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఖోఖో సంఘ కార్యదర్శి మేకల సీతారామి రెడ్డి అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని స్థానిక ఎమ్మెస్సార్ అండ్ బిఎన్ఎం జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ఖో ఖో క్రీడాకారులు విద్యార్థులు సంయుక్తంగా కృష్ణాష్టమి వేడుకలు, శ్రీ కృష్ణుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో స్థానిక కళాశాల పీడి, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి, పీ.డీలు షేక్ అహ్మద్, సూరి నాయుడు, నాగ వెంకట శివ, దాలి నాయుడు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో సర్దార్ గౌతు లచ్చన్న నూట పదహారవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రనానికి శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య హాజరై గౌతులచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసి చైర్మన్ కౌతావరపు జనార్దన్, కౌన్సిలర్లు సూరగాని లక్ష్మీకుమారి, సూరగాని నరసింహారావు, సూరగాని పిచ్చయ్య, సూరగాని హనుమంతరావు, వల్లెపు వేణు, చేబ్రోలు శరత్‌బాబు, బొమ్మిడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సిఐ, ఎస్ఐలను శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఉత్తమ అవార్డులు అందుకున్న సీఐ టీ.వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలను శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సందర్భంగా సీఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమన లను మండల జర్నలిస్టులు షేక్ బాజీ, చప్పిడి శ్రీనివాసులు, ముల్లా బడే, నర్రా వెంకటేశ్వర రెడ్డి, వడ్డే వేణు, శివాజీ, అశోక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాజ్ పేయ్ చిత్రపటానికి నివాళి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగపురి పంచాయతీ పరిధిలోనీ శ్రీస్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారత రత్న మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా వాజ్ పేయ్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పంచాయతీ సెక్రెటరీ మండలపు శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గర్వించదగ్గ గొప్ప రాజకీయనేతే కాకుండా నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడనీ, పార్లమెంటు విలువలకు కట్టుబడి తన జీవితాన్ని త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రెటరీ నాసిక శివాజీ, చీరాల మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ శ్రీమతి పింజలు శైలజ, సభ్యులు గోలి అజయ్ బాబు, షేక్ కాసింబి, షేక్ అమీర్ బీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలో శనివారం అన్ని గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు మండలంలోని కుందుర్రు మక్కిన వారి పాలెం వెల్లలచెరువు కామేపల్లి పుట్ట వారి పాలెం సజ్జాపురం గ్రామాలలోని దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సొసైటీ పర్సన్ ఇన్చార్జిలను అభినందించిన గొట్టిపాటి లక్ష్మి








దర్శి, మేజర్‌న్యూస్: అన్నదాతల అభివృద్ధికి సొసైటీ అధ్యక్షులు పనిచేయాలని రైతులుకు అవసరమయ్యే ఎరువులు పురుగుమందులు విత్తనాలను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా రైతులు పండించిన పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషిచేయాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొ ట్టిపాటి లక్ష్మీ అన్నారు నూతనంగా నియమించబడ్డ సొసైటీ అధ్యక్షుల ను శనివారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దర్శి మార్కెట్ యాడ్ నందు నిర్వహించిన రైతు సంబర సభ వేదిక పై సన్మానించి వారిని భినందించారు. డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి. పాపారావు, ఏపీఎస్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి




పిచ్చయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా సొసైటీలు పనిచేయాలని, సిబ్బందితో సమన్వయం చేసుకొని పాలకవర్గం రైతులకు సేవ చేయాలని ఆమె కోరారు. నూతనంగా ఎన్నికైన చైర్మెన్ లు: పిఏసిఎస్ దర్శి: కే చంద్రశేఖర్ బాబు, ఈస్ట్ వెంకటాపురం: దామ కృష్ణ, పసుపుగల్లు: పి శ్రీనివాస్ రెడ్డి, ముండ్లమూరు: మేదరమెట్ల వీరనారాయణ, మారెళ్ళ: బుర్ర అంజయ్య, ఉమామహేశ్వరపురం: కాటూరి గురవయ్య, బొప్పుడువారిపాలెం: కే రామాంజనేయులు, నాగంబొట్లవారిపాలెం: వి సుబ్బయ్య, మన్నేపల్లి: జి రమణారెడ్డి, వెస్ట్ కంభంపాడు: వి చిన్న చెన్నయ్య, కురిచేడు: పి సీతారామయ్యపాలెం, మన్యం నాగేశ్వరరావు, ఎన్ఎస్పి అగ్రహారం: కాట్రాజు చిన్న వెంకయ్య లను సన్మానించిడాక్టర్ లక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమం లో ఐదు మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం ఓబుల్ రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మహిళా నాయకురాలు శోభారాణి, నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్నారు కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ముత్తుముల దంపతుల పూజలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు గిద్దలూరు మండలం, నరవ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారికీ అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యే దంపతులకు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరి గీతాభవాని పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.



## పేదల ఆరోగ్య సంరక్షణకు నిరంతరం వైద్య శిబిరాలు: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య సంరక్షణకు నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులు విశేషంగా తరలివచ్చి కంటి వైద్య పరీక్షలు చేసుకోగా వారికి కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వైద్య శిబిరం సందర్శించి వృద్ధులను పరామర్శించి కంటి అద్దాలు అందజేశారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వృద్ధులకు బీపి, షుగర్, కంటి వైద్య పరీక్షలు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రద్ధ, డాక్టర్ శివానిలు చేశారు. 305 మంది వైద్య శిబిరంలో పాల్గొనగా 130 మంది కంటి ఆపరేషన్‌కు ఎంపికయ్యారు. కంటి ఆపరేషన్లకు ఈనెల 20వ తేదీన ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో శంకర కంటి ఆసుపత్రికి తరలించనున్నారు. ఈ వైద్య శిబిరంలో తెలుగు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



## జగన్మోహన్‌రెడ్డిని కలిసిన చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రెటరీ గిద్దలూరు పట్టణానికి చెందిన చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గిద్దలూరు నియోజకవర్గంలో కార్య కర్తలకి ఉన్న అపోహలు తొలగిస్తూ ప్రస్తుత ఇంచార్జ్‌లతోనే పార్టీ రాబోయే ఎన్నికలకు వెళ్తుందని, మోసపురిత హామీల తో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అలాగే జగన్ 2.0లో సంక్షేమం అభివృద్ధితో పాటు కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం గోకుల నగర్ మరియు శ్రీకృష్ణ నగర్ లలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య యువసేన మరియు సొసైటీ మాజీ అధ్యక్షులు మరక శ్రీనివాసరావు యువసేన ఆధ్వర్యంలో రెండు ప్రాంతాలలో వేరువేరుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువత డీజే బాక్సులతో కేరింతలతో గ్రామంలో ఊరే గింపు నిర్వహించారు. జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బ య్య ఆయన సతీమణి మాజీ ఎంపీపీ నర్రా నాగమణి మరియు సొసైటీ మాజీ అధ్యక్షులు మరకా శ్రీనివాస రావు కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ జగద్గురువు శ్రీకృష్ణ భగవానుడు సమాజాన్ని, ప్రపంచాన్ని దృష్టిలో బోధించిన భగవద్గీతను ప్రతి ఒక్కరు చదివి భగవద్గీతలో ఉన్న పరమార్ధ తాత్పర్యమును తెలుసుకోవాలన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చ పట్ల గంగరాజు, నర్రా నాగేశ్వరరావు, సాగునీటి సంఘం అధ్యక్షులు నక్కల పొల్రా జు, గ్రామ పెద్దలు ,యువత, మహిళలు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టి కొట్టిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణా జన్మాష్టమి సందర్భంగా చీరాలలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉట్టి కోట్టే కార్యాక్రమాన్ని శ్రీకృష్ణ భక్తులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. ఉట్టి కోట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ఉట్టి కొట్టి అందరిని అబ్బుర పరిచారు. అనంతరం కోలాటం కార్యక్రమాన్ని వీక్షించారు. 2వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ప్రేమతో, భక్తితో, కృతజ్ఞతతో ఈ పవిత్ర పండుగను జరుపుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్, మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, చీరాల పిఏసిఎస్ చైర్మన్ కోటి మోహన్ కృష్ణ, ఎమ్మార్వో గోపాలకృష్ణ, యాదవ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో మెరిట్ ఎంతో కీలకం



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో ప్రైవేటు పాఠశాలల మనుగడ మెరిట్ సాధనపై ఆధారపడి ఉంటుందని చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య పేర్కొన్నారు. శనివారం పద్మశాలియ బహుత్తమ సంఘ కళ్యాణ మండపంలో జరిగిన అపుస్మ 52వ రాష్ట్ర కార్యవర్గ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు విద్యాసంస్థలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని, రెండు ఇంజనీరింగ్ ప్రైవేట్ కాలేజీలు నిర్వహిస్తున్న తనకు ఆ సమస్యలపై అవగాహన ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ఎంత ముఖ్యమో, ప్రైవేటు పాఠశాలలు కూడా అంతే ముఖ్యమని గుర్తుచేశారు. ప్రైవేటు పాఠ శాలలకు సంబం ధించిన ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్‌ను మోడల్ ఎడ్యుకేషన్ స్టేట్గా తీర్చిదిద్దడమేనని తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలలకు మూడు సంవత్సరాల అనుమతులను ఎనిమిదేళ్లకు పెంచడం, తల్లికి వందనం పథకాన్ని కుటుంబంలోని పిల్లలందరికీ వర్తింపజేయడం, ప్రతిభ అవార్డులను ప్రైవేటు పాఠశాలలకు విస్తరించడం, అనుమతి లేకుండా ఇతరులు పాఠశాలలోకి ప్రవేశించకుండా చట్టం చేయడం వంటి నిర్ణయాలకు కృతజ్ఞతగా పాల్గొన్నవారు థాంక్యూ సీఎం, థాంక్యూ లోకేష్ ప్లకార్డులు ప్రదర్శి ంచారు. కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ ఎం.వి.రామ చంద్రరెడ్డి (ఎంఎల్సీ), మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, చీరాల మునిసిపల్ చైర్మన్ సాంబశివరావు, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వి.జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన సలహాదారు జి.పుల్లయ్య, రాష్ట్ర సహాధ్యక్షుడు జె.ఎస్.పి. బాలాజీ,రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.సుబ్బారెడ్డి, గౌతమి విద్యా సంస్థల అధినేత ఎం వెంకటేశ్వర్లు (ఎంవి) పాటు అనేక మంది రాష్ట్ర, జోన్, ప్రాంతీయ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన దామచర్ల సత్య

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని గుర్రప్పడియా గ్రామానికి చెందిన మారెడ్డి సుబ్బారెడ్డి సుజాతల కుమారుడు అభిరెడ్డి వినీతల వివాహం ఇటీవల జరిగింది. నూతన వధూవరులను శనివారం రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య వారిని కలిసి నూతన వధూ వరులను ఆశీర్వదించారు. అదేవిధంగా నేతివారిపాలెం గ్రామానికి చెందిన తాళ్లూరి సుబ్బారావు, లక్ష్మిల కుమార్తె శిరీష వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు.









# రైతు పక్షపాతి సీఎం చంద్రబాబు

**రైతు అభ్యున్నతి కోసం పనిచేసే నాయకుడు చంద్రబాబు**

**అన్నదాత బాగుంటేనే దేశం బాగుంటుంది గీ కూటమితోనే స్వర్ణాంధ్ర సాధ్యం**

**అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టిన కూటమి**

**ఉత్సాహంగా ట్రాక్టర్ల ర్యాలీతో రైతు సంబర సభ**

**ర్యాలీలో ట్రాక్టర్ నడిపిన డాక్టర్ లక్ష్మి, డాక్టర్ సాగర్**

**300 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టిన రైతులు**

దర్శి, మేజర్‌న్యూస్: రైతును రాజులను చేయాలన్నదే చంద్రబాబు కాలనీ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు వ్యవసాయ రంగంలో నూతన టెక్నాలజీతో కొత్త వరువడిని సృష్టిస్తున్నారని, అన్నదాత బాగుంటే దేశం బాగుంటుందని నమ్మే ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు అని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ముండ్లమూరు మండలంలోని పులిపాడు వద్ద నుంచి అన్నదాత సుఖీభవ విజయోత్సవ ట్రాక్టర్ల ర్యాలీని రైతులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని నమ్మిన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కేంద్రం ఇచ్చే ప్రధాని భీమా పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా జోడించి ఏడాదికి 20 వేలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్నికల హామీలలో సూపర్ సిక్స్ పథకాలలో ఒక పథకంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీని తూ.చా తప్పకుండా అమలు చేసే మన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని మన దర్శిలో, తూర్పువీరాయపాలెంలో, రైతుల మధ్యలో పచ్చని పంట పొలాలలో ఎలాంటి ఆర్భాటం లేకుండా ఈ పథకాన్ని రైతులకు అంకితం చేశారన్నారు. ఇక్కడ నుండే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నిధులు విడుదల చేశారన్నారు. దర్శి నియోజకవర్గంలో కూడా 45 వేల మందికి రెండున్నర కోట్లు రైతుబంధు పథకం తొలి విడత ఒక్కొక్కరికి 7 వేలు చొప్పున నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఇది రైతులకు ఎంతో సంతోషకరమైన పండుగ రోజు, ఈ పండుగ ప్రతి ఒక్కరికి తెలియాలని మన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్‌గా ఎలా అమలు చేస్తుందో ప్రజలందరూ తెలుసుకునేలా ట్రాక్టర్ల ర్యాలీ అన్నారు. అదేవిధంగా ప్రకాశం జిల్లాలో ఎంతో కాలంగా ఎదురుచూస్తూ గత వైసిపి నిర్లక్ష్యంగా వదిలేసిన వెలుగొండ ప్రాజెక్టు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వెలుగొండ వస్తే దర్శి నియోజకవర్గంలో దొనకొండ, కురిచేడు మండలాలు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉండే పరిస్థితి ఉంటుందన్నారు. తాళ్లూరు ప్రాంతంలో మొగిలిగుండం రిజర్వాయర్‌ను పూర్తి చేసుకోగలుగుతున్నామని, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించుకునేందుకు తాళ్లూరు, కురిచేడులో 30 కోట్లతో సబ్‌స్టేషన్‌న్లు నిర్మించుకోగలుగుతున్నామన్నారు. దర్శి నియోజకవర్గంలో సుమారు 150 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకున్నామని దొనకొండలో సోలార్ పార్కు ప్రారంభం కాబోతోందని చెప్పారు.






నూతనంగా ఎన్నికైన దర్శి నియోజకవర్గంలోని పి.ఎ.సి.ఎస్ చైర్మన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యలు పాల్గొని ప్రసంగించారు. ఐదు మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం ఓబుల్‌రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మహిళా నాయకురాలు శోభారాణి నూతనంగా ఎన్నికైన సొసైటీ చైర్మన్‌లు నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్నారు. కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్య లో పాల్గొన్నారు.









## కళ్యాణ మండప గదులకు శంకుస్థాపన



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని బిచ్ రోడ్డులో గల 1953 నుండి దేవదాయ శాఖ అధినంలో వుండి ఎందరో బాటసారులకు అశ్రయం ఇచ్చి అంబాలి అందించి గత దశాబ్దాలుగా నిరాదరణకు గురైనా తోటవారి సత్రం భూమికి ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు చోరవతో నేడు సరికొత్త సొబగులు రాబోతున్నాయి. పూర్వం సమీప ఆలయ సేవలు, లేదా ఇతర ధార్మిక, సామాజిక కార్యక్రమాల కోసం దానం చేసిన సదరు భూమిలో శనివారం ఐదు లక్షల దేవదాయ శాఖ సత్రం నిధులతో ఓపన్ కళ్యణ మండపం, పెండ్లి కుమారుడు, కుమార్తె గదులకు దేవదాయ శాఖ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, గ్రామ పెద్దల సమక్షంలో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు పెద్దలు మాట్లాడుతూ నిరాదరణకు గురైన సదరు సత్రం భూములను మండలంలోని ప్రతి కమ్యానిటి ఉపయోగించుకునేలా కళ్యాణ మండపం నిర్మించాలనే బృహత్తర కార్యక్రమానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఏలూరికి, దేవదాయ శాఖ డిఈ, ఏఈకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో మినీశెట్టి శ్రీనివాసరావు, తెదేపా నాయకులు తుమ్మలపెంట జయరావు, నరహరి శ్రీనివాసరావు, శ్రీ సీతారాముల అలయ ధర్మకర్త మోటుమర్రి రామసుబ్బారావు, వలివేటి వెంకట రామానుజం, సందు శ్రీనివాసరావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, గంటా నరసింహారావు, షేక్ ఖాదర్ బాషా, షేక్ నబీషా, షేక్ అన్వర్ బాషా, షేక్ ఖలీల్, కోటా శివరామకృష్ణ, బెల్లంకొండ రమేష్ బాబు, గంటా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశాల సహకార సంఘం చైర్మన్ చేతుల మీదుగా డాక్టర్ మద్దాళికి సత్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.మద్దాళి మాధవరావుకు సామాజిక ఆధ్యాత్మిక సేవా రంగాలలో ఇంటర్నేషనల్ స్టార్ అవార్డు తో పాటు గోల్డ్ మెడల్ సాధించినందుకు శనివారం చీమకుర్తి విశాల సహకార సంఘం చైర్మన్ పూనాటి వెంకట్రావు స్వగృహంలో డాక్టర్ మద్దాళి మాధవరావు ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. తొలుత చీమకుర్తి విశాల సహకార సంఘం చైర్మన్ పునాటి వెంకట్రావు తనయుడు వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నూతన వధూవరులు వెంకట సాయి రవితేజ, గీతాంజలి చౌదరిని డాక్టర్ మద్దాళి మాధవరావు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి విశాల సహకార సంఘం చైర్మన్ పునాటి వెంకట్రావు, ధర్మపత్ని ధనలక్ష్మి, తనయుడు పూర్ణ కృష్ణ సాయి, వెంకట సుజాత, అరుంధతి, సాయి హర్షన్,, రమాదేవి, సుప్రియాంక, కోటేశ్వరమ్మ, సుబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# బూచేపల్లి అసత్య ప్రచారాలు మానుకో

**అన్నదాత సుఖీభవ విజయోత్సవ సభలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు**



దర్శి మేజర్‌న్యూస్: గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజాసొమ్మును దోచుకుని విలాసాలు చేయడం తప్ప రాష్ట్రంలోని ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. దర్శి మార్కెట్ యార్డ్ లో శనివారం అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేయగా వేదిక పైనుండి మాజీ ఎమ్మెల్యే పాపారావు ప్రసంగించారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పర్దాలు కట్టుకొని తిరగడం తప్ప ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించిన దాఖలాలు లేవు అన్నారు సంక్షేమం పేరుతో ప్రజాసొమ్మును దోచుకుంటూ తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని బటన్ నొక్కడం తప్ప ప్రజల మధ్యకు ఏనాడైనా వచ్చిన పరిస్థితి లేదన్నారు రాష్ట్రంలో విధ్వంసం వినాశనానికి కారణం జగన్మోహన్ రెడ్డిఅని గాడిదప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారని ఆయన అన్నారు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. రాష్ట్రంలోని 18లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం అందలేదనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని నీవు ఎమ్మెల్యే కాబట్టి అసెంబ్లీలో మాట్లాడి దీన్ని పై నెగ్గు తేల్చుకోవచ్చునన్నారు. ప్రతి ఒక్క రైతుకు అన్నదాత వర్తింప జేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు మండలంలోని వీరాయపాలెంలో ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా రైతులు పొలాల్లో రైతులతో కలసి అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తే అది వైసీపీ నాయకులకు సెట్టింగులు,డాబాలు మాదిరిగా కనబడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇదేనా మీకు రైతులపై ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు. రైతులు పొలాలు రైతులు సాగు చేసిన పంటలు మీకు సెట్టింగులుగా మాదిరిగా కనబడటం రైతులపై మీకు ఉన్న ప్రేమ ఇట్టే అర్థమవుతుందన్నారు. ఇకనైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ ఎమెల్యే పాపారావు కోరారు.

# అట్టహాసంగా కోటిరెడ్డి, తిరుపతమ్మల ప్రమాణ స్వీకారం





**మొదటి పేజీ తరువాయి**

నడిపిస్తుందన్నారు.

అనంతరం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ ఒక్క రోడ్డు నిర్మించిన దాఖలాలు లేవన్నారు. రైతులకు ఉపయోగకర మైన ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన 14 నెలల కాలంలోనే రాష్ట్రంలోని వివిధ రహదారులను నిర్మించి ప్రజల ప్రయాణాలను సులభవంతం చేసిందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించబోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు స్వాములు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.





# అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతే సీఎం చంద్రబాబు ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి** గడియార స్థంభం వద్ద శనివారం సాయంత్రం స్త్రీ శక్తి పథకాన్ని ఆమె ప్రారంభించారు. స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సులో అందరితో మాట్లాడుతూ దర్శి నుండి శంకరాపురం వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం మహిళలలో మరింత భరోసా పెంచు తుందన్నారు. మహిళలకు ఆర్థికంగా ఆర్టీసీ ఉచితం బస్సు ప్రయాణం ఎంతో మేలు చేస్తున్నారని చెప్పారు. స్త్రీ శక్తి పథకం వల్ల ముఖ్యంగా విద్యార్థులు ఉద్యోగాలు చేసుకునే మహిళలు స్వయం ఉపాధి చేసుకునే మహిళా శ్రామికులపై భారం తగ్గుతుందన్నారు. కనీసం నెలకు



ఒక్కొక్క మహిళ 1500 నుంచి 2000 వరకు ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం మద్యాన్ని పెంచి మహిళల తాళిబొట్లను తాకట్టు పెట్టించిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మన ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ప్రతి పథకాన్ని అమలు చేసి ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు గారు, దర్శి సీఐ రామారావు , ఎస్ఐ మురళి , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు , దర్శి సొసైటీ బ్యాంక్ చైర్మన్ శేఖర్ పంతులు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి,



టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, దేవతి మహానంది, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శంకరాపురం వరకు బస్సులో ప్రయాణం చేశారు. ముండ్లమూరు లో మహిళలు స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సుకు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కి స్వాగతం పలికి హారతి ఇచ్చారు.

# ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి రూ.10 వేలు విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో హెడ్ నర్సుగా పని చేస్తున్న జి.ఎస్తేరు రాణి కనిగిరి ప్రభుత్వాసుపత్రిలోని కంగారు మదర్ కేర్ సెంటర్‌లో అందుతున్న నాణ్యమైన వైద్యసేవలు గుర్తించి, తన కూతురి ప్రసవాన్ని కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిపించారు. అక్కడి సేవలు మెచ్చి ఆసుపత్రి అభివృద్ధికి జి ఎస్తేరు రాణి 10 వేలు రూపాయల విరాళాన్ని అందించి ఆదర్శంగా నిలిచారు. తాను గతంలో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నర్స్‌గా పనిచేసిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ఎమ్మెల్యే చొరవతో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి సేవలు గర్వించదగ్గ స్థాయికి చేరాయని తెలిపారు. శనివారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కి చెక్కును అందజేస్తూ, నా కూతురు సురక్షితంగా ప్రసవం జరగడమే కాకుండా, ఆసుపత్రి సిబ్బంది చూపిన శ్రద్ధ మాకు ఎంతో నమ్మకం కలిగించిందని ఎస్తేర్ రాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు, నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రసవాలు స్థానిక ఆసుపత్రిలోనే ఎక్కువగా జరగాలి. ఇందుకోసం వైద్య సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బుల్లా బాలబాబు, చెన్న కోమలిదేవి, ఖాజా రహిమాన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, డాక్టర్ సునీత, డాక్టర్ తిరుపతి రెడ్డి, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్న ఆర్ఐ శ్రీనివాసరావు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: భారతదేశ 79 స్వాసంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,జిల్లా కలెక్టర్ వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడి,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా ఉత్తమ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా కరి. శ్రీనివాసరావు ప్రశంసా పత్రం అందుకున్నారు.



## చీపురు పట్టి చెత్తను ఊడ్చిన సీఐ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్వయంగా చీపురు పట్టి కూరగాయల మార్కెట్‌ను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయకుండా మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన చెత్తబుట్టలో లేదా చెత్త రిక్షాలలో వేయవలెనని వ్యాపారస్తులకు సూచించారు.

## సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్వతంత్ర సముపార్జనకు,పేద వర్గాల అభ్యున్నతి కొరకు అలుపెరగని పోరాటం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయులని విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పరిశ వెంకటేశ్వరరావు కొనియాడారు. శనివారం భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామంలో గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిశ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళంలో పార్లమెంటు అభ్యర్థిగా తన గురువు గారైన ఆచార్య ఎన్జీ రంగా ను నిలబెట్టి గెలిపించిన ఘనత లచ్చన్న గారికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేసన రామ స్వామి(సీనియర్ న్యాయవాది)చెన్ను నాగమ ల్లేశ్వరరావు,బడుగు వెంకటనారాయణ కరస్పాం డెంట్ శారదా ఐటిఐ(రేపల్లె),నీలా రమేష్(సర్పంచి పెద్దపులి వరు)కొనకాల శ్రీనివా సరావు,పరిశ రమేష్ బాబు,ఈడే మాణిక్యరావు, ఉప్పాల శ్రీనివాస రావు, పరిస గోవర్ధన్,నీల జోజి బాబు,కాలం కోటేశ్వరరావు,సమ్మెట పోతు రాజు, సొంటి జయకృష్ణ,గుడిపల్లి రామకృష్ణ, గోళ్ళ నాగరాజు, బేతాళ సామ్యేలు, జిలుగు రాంబాబు, పులివర్తి సాగర్, గుంటూరు మనో హర్,గుంటూరు హరి నాగ భూషణం,జంపని వెంకటేశ్వరరావు, జంపని గుడారయ్య, వాకా శ్రీనివాసరావు,బొర్రా శ్రీనివాసరావ బొర్రా మురళి,కాటూరు మురళి జంపని వీరయ్య, పరు చూరి నాగరాజు, గొరిగి పూడి నాంచారయ్య, కొల్లూరు గోపాలకృష్ణ, కర్రీ కోటేశ్వరరావు, జంపని శివాజీ,వాకా బాబులు, వాకా దానయ్య, జంపని శ్రీనివాసరావు,వాకా నాగరాజు,సొంటి శ్రీనివాసరావు,జంపని అంజయ్య,అనగాని రమేష్,జంపని దుర్గయ్య,కొనకాల గోపి, గుత్తావారిపాలెం,పెదపులివర్రు గ్రామాల పరిధిలోని లచ్చన్న ఆగమనలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆశ్రమం అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి పర్యవేక్షణలో శనివారం భక్తిశ్రద్ధతో జరిగాయి. ఈ సందర్భంగా సాధన మండలి స్వర్ణోత్సవాలు కూడా నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు వాసవి ఇంటర్నేషనల్ ఐపీసీ తూనుగుంట్ల శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మకు పురుష సూక్తులతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విష్ణు సహస్రనామార్చనాహోమం నిర్వహించారు. హోమ పూజలో జవ్వాది హేమ శంకర్రావు-సుశీల, మద్దుల మహా వెంకటేశ్వరరావు- అనురాధ,మద్దుల బాలాజీ-అయ్యప్ప- కౌశ్యశ్రీ,గదల శ్రీనివాస్-భారతి దంపతులు హోమ పూజలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని ఉభయ భాషా ప్రవీణ హరి అన్నమయ్య శాస్త్రి నిర్వహించారు. అనంతరం ముఖ్య అనంతరం వెయ్యి మందికి సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దీపోత్సవం,కోలాటం,ఉట్టి మహోత్సవం, వసంతోత్సవం,ఊయల సేవ,కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సాధనమండలి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



## విద్యార్థులకు గెనుపుల బ్రదర్స్ నగదు బహుమతి అందజేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవతరగతి పరీక్షలలో 500పైగా మార్కులు సాధించిన ఐదుమంది విద్యార్థులకు మండలంలోని జంగంవారిపల్లె గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు గెనుపుల శ్రీనివాసులురెడ్డి బ్రదర్స్ ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 50వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు ఒంగోలు వెంకటేశ్వర్లు, దాతలు పలువురు ప్రజా ప్ర తినిధులు, నాయకులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్త్రీశక్తి పథకం మహిళా సాధికారతకు నిదర్శనం





సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీశక్తి పథకం ప్రారంభించడం కూటమి ప్రభుత్వ మహిళా సాధికారతకు నిదర్శనమని మండల టిడిపి సీనియర్ నాయకుడు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రాపూర్, మహారాష్ట్ర) సిఎస్ పురం పంచాయతీ వార్డుమెంబర్, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చి ప్రజారంజక పారదర్శక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి నిరంతరం పనిచేసి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సహకారంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి కూటమి సంక్షేమ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు మన్నేపల్లి కార్తీక్, షేక్ బడేనాయబ్ రసూల్ అన్నారు.



## పెండ్లికుమార్తెను ఆశీర్వదించిన టిడిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు చెరుకుపల్లె తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పద్మ దంపతుల కుమార్తె శ్రావణి వివాహం సందర్భంగా శనివారం మండల టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొని పెండ్లికుమార్తె శ్రావణిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, పాలకొల్లు వెంకటరెడ్డి, చెరుకుపల్లె వెంక టరెడ్డి(సొసైటీ చైర్మన్), బత్తుల రమణయ్య(సర్పంచ్), కామనబోయిన వెంకట స్వామి (సర్పంచ్), పోకలమాల్యాద్రి, కుక్కా తిరపతయ్య, పోకల మాలకొం డయ్య, ఈశ్వరయ్య, శేఖర్, ఆదినారాయణ, ఇండ్ల లక్ష్మణ్, సయ్యద్ రహి మాన్, కె.ప్రసాద్, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న గ్రంథ పాలకురాలు విజయ కుమారి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో నిర్వహించిన వేడుకలలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును తాళ్లూరు గ్రంథ పాలకురాలు విజయ కుమారి అందుకున్నారు. పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, గ్రంథ పాలకురాలు విజయ్ కుమార్‌కి పలువురు అభినందనలు తెలిపారు.

## గృహప్రవేశంలో బోండా ఉమ, దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన నూతంగి వెంకట నరసింహారావు, లక్ష్మి దంపతుల కుమారులు నందన్ చౌదరి, నిఖిల్ చౌదరి నూతనంగా విజయవాడలో నిర్మించిన గృహంలో గృహప్రవేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ వేడుకకు విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నూతంగి కుటుంబ సభ్యులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి ఇంట్లో ఆనందం ఎల్లప్పుడూ అలముకోవాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకట నారాయణ దంపతులు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు అండ్ బ్రదర్స్, మోపాడు టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని చిన చెన్నయ్య, తిరివీధి కేశవరావు, హరికృష్ణ, గుర్రం రామసుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, గోగినేని వెంకటేశ్వర్లు, మిరియం సుబ్బరాయుడు అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ అండ్ బ్రదర్స్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో యాదవ రాజుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే దొనకొండలోని నాలుగు రోడ్ల కూడలిలోని ఆనందాశ్రమంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త కాకర్ల బైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందించారు.

## కరాటే విద్యపై పట్టు సాధించాలి: సినీ హీరో సుమన్



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: కరాటే విద్యపై పట్టు పెంచుకొని ఆత్మ సంరక్షణకు ఉపయోగించుకోవాలని సినీ హీరో సుమన్ అన్నారు. చీరాల మూడు రోడ్డు సెంటర్ నందు ఎస్ఆర్‌జి వన్ కళ్యాణ మండపంలో కరాటే బెల్ట్ సర్టిఫికెట్ బహుమతుల ప్రధానోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ హీరో సుమన్, ఎమ్మెల్యే మాలకొండ ఇల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ విద్యతోపాటు ఆత్మ రక్షణ విద్యలో చిన్ననాటి నుంచి మెలకువలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా పట్టుదలతో కరాటే విద్యను నేర్చుకుని ఆదర్శవంతంగా ప్రతి విద్యార్థి తయారవ్వాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఓయూడీఏ చైర్మన్ రియాజ్‌కు శుభాకాంక్షలు

**– రియాజ్‌ను కలిసిన జనసేన నేత దర్శి ఏడుకొండలు**



పామూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఓయూడీఏ చైర్మన్‌గా నియమితులైన షేక్ రియాజ్‌ను శనివారం ఒంగోలు జనసేన పార్టీ కార్యాలయంలో పామూరు మండల జనసేన అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, జిల్లా జాయింట్ సెక్రటరీ దొరస్వామి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి భోగి అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.





# మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డికి దామచర్ల సత్య సాదర స్వాగతం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కొండపి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిమిత్తం ఒంగోలు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎరిక్సిన్ బాబు, ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్ తదితర నేతలు ఉన్నారు.

# ప్రజలు ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**
**– సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చెప్పారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో 46 మంది లబ్ధిదారులకు రూ.67,65,252లు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించడం తమ ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉన్నప్పటికీ వైద్యం కోసం ఖర్చు చేసుకున్న ప్రజలకు సహాయం చేయటానికి ఎల్లవేళలా ముందు ఉంటున్నట్లు చెప్పారు. వైద్య రంగాన్ని బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు యారవ శ్రీనివాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# శ్రీహరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు**

**కుటుంబ సభ్యులతో కలసి ఉట్టి కొట్టిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు.**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం చీమకుర్తి శ్రీహరిహర క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆద్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సాంప్రదాయ పద్దతిలో నిర్వహించారు. ఆలయంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి పునస్కరించుకొని శ్రీహరిహర క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శనివారం శ్రీ కృష్ణజన్మాష్టమి సందర్భంగా చిమకుర్తి నగరానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారికి సామూహిక శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శిద్దా రాఘవరావు దంపతులు శ్రీ కృష్ణ భగవానుడికి విశేష పూజలు నిర్వహించి గో మాతకు పూజలు నిర్వహించి స్వామి వారి ఆశిస్సులు అందుకున్నారు. శిద్దా రాఘవరావు దంపతులు శ్రీ కృష్ణునికి ప్రీతికరమైన వెన్నతో పాటుగా మధుర పదార్థాలు నైవేద్యం సమర్పించారు. అనంతరం ఉట్టి వేడుకలు కమణీయంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ తో ఏర్పాటుచేసిన ఉట్టి వేడుకలు శిద్దా రాఘవరావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం శిద్దా వెంకటేశ్వర్లు వెంకట శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు,అల్పాహారం అందచేసారు. ఆలయ అర్చకులు భక్తులు తీర్థప్రసాదాలు అందచేశారు.ఆలయ అర్చకులు శిద్దా రాఘవరావు దంపతులకు, కుటుంబసభ్యులకు వేద ఆశీర్వాదాలు నిర్వహించారు.ఈ వేడుకలలో చీమకుర్తి కి చెందిన వాసవి యూత్ సభ్యులు, వాసవి మహిళలు పెద్ద ఎత్తున ఉట్టి సంబరాలలో పాల్గొన్నారు.



# శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో గోపూజ

**శ్రీవారికి 21 రకాల ప్రసాదాల నివేదన, యాదవరాజులకు సన్మానం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: గో కులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు కుమార ఆత్రేయ, ఆలూరు ఫణి కుమార్, డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్‌ల ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమంతో పాటు యాదవ రాజుల సన్మాన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు గో పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో యాదవ రాజులతో పాటు సన్నిధి గొల్లలను నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు.

# యువత గౌత లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: రవి హస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. శనివారం కొలలపూడి గౌథ కమ్యూనిటీ హాల్ నందు గాలి నాగేశ్వరరావు అధ్యక్షత 116వ జయంతి వేడుకలు జరిగాయి. ఆరుసార్లు ఎం.యల్.ఏగా, ఒకసారి యమ.పి మరోసారి ఎం.యల్.సిగా పనిచేసి పేదల అభివృద్ధి కి నిరంతరం కృషి చేశారని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటాలు, పేదల అభివృద్ధికి లచ్చన్న చేసిన కృషికి ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీలు డాక్టరేట్ ను ప్రదానం చేశాయని సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. మద్రాస్ నుండి శ్రీకాకుళం వరకు పాదయాత్ర చేసి బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటం చేసి జైల్ జీవితం గడిపారని సతీష్ కుమార్ తెలిపారు. మద్యపాన నిషేధంలో ముఖ్య మంత్రి ప్రకాశం పంతులుపై అవిశ్వాస తీర్మానం పెట్టి ప్రభుత్వం పడగొట్టారని సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. గురువు ఆచార్య రంగా కొరకు తన పదవిని త్యజించారని, గౌడలు అందరూ ఐక్యంగా ఉండాలని కోరినట్లు సూరగని గంగారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లచ్చన్న జయంతిని అధికార దినంగా ప్రకటించటం ఆనందంగా ఉందని టీచర్ ఏడుకొండలు అన్నారు. లచ్చన్న చిత్రపటానికి పూలదం డలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కల్లు సంఘ అధికారులు తాతా హనుమం తరావు, కృష్ణయ్య, యడవల్లి వీర నారాయణ, సాంబయ్య, రగుతూ కోటయ్య, యువకులు నాగార్జున, గణేష్ వెంకట్రావు, రవీంద్ర, చందు, శ్రీకాంత్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు.



## కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌లు బహుకరణ

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట పంచాయతీ కిష్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన దివంగత టీడీపీనేత తులాబందుల చినగురవయ్య జ్ఞాపకార్థం కుమారులు టి.సురేంద్ర, టి.రవీంద్ర డిజిపేట సచివాలయంకు అదేవిధంగా డిజిపేట ప్రాథమిక పాఠశాలకు సుమారు 50వేల రూపాయలు విలువగల రెండు వాటర్ ఫ్రిజ్‌లు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సమజాభివృద్ధికి చేయూత అభినందనీయమని సచివాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు సిబ్బందికి అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు చల్లనితాగునీటి వసతికి వాటర్ ఫ్రిజ్ ఉపయోగపడుతున్నట్లు సమాజసేవలలో ఆదర్శంగా నిలిచిన తులాబందుల కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పావలి తిరపతయ్య, గోదాసు జయరాములు, నన్నసాని మహాలక్ష్మయ్య, తులాబందుల చినగురవయ్య కుటుంబసభ్యులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ, పాఠశాల సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## రైతు భవిష్యత్తు మీ చేతుల్లోనే ....

### ఏఎంసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను సన్మానించిన పందిటి హరీష్

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా యారవ రమా శ్రీనివాస్, వైస్ ఛైర్మన్‌గా పాలపర్తి వెంకటేశ్వర్లులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీడీపీ వాణిజ్య విభాగం కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు పందిటి హరీష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ ఈ పదవి గౌరవం మాత్రమే కాదు రైతుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత కూడా సరైన ధరలు, గోదాములు, నిల్వ సదుపాయాలపై మీరు తీసుకునే నిర్ణయాలు రైతు జీవితాలను ప్రభావితం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కోట నరసింహరావు, పెసల నరసింహారావు, గాదంశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మినారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, గుబ్బ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కడవకుదురులో కృష్ణాష్టమి వేడుకలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: గీతోపదేశం ద్వారా సర్వ జగత్తుకు సత్యమార్గం చూపి ఓ చేత్తో దుష్ట శిక్షణ మరో వైపు శిష్ట రక్షణతో మానవాళికి దిశానిర్దేశం చేసిన మార్గదర్శి శ్రీకృష్ణ భగవానుడు అని యాదవ పెద్దలు అన్నారు. మండలంలోని కడవకుదురు గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను యాదవ కులస్థులు మరియు కుల పెద్దలు ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. గ్రామంలో వేంచేసిన శ్రీ కృష్ణని దేవలయం నందు స్వామి వారిని అంద ంగా కొలువు తీర్చి, వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరించి అర్చకులు కోల్లిపర శివ వరప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులను అబ్బుర పరిచేలా ముస్తాబు చేశారు. యాదవ పెద్దలు నక్కల ముత్తయ్య, కొండేపి వెంకటేశ్వర్లు, నక్కల వెంకటనారాయణ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, నక్కల శేషయ్య, నక్కల వీర రాఘవ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణునికి పూజ కార్యక్రమాలు నిర్వహించి పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పేట్టి సంప్రదాయగా భక్తిప్రపత్తులతో ఘణంగా పూజ కార్యక్రమంలు నిర్వహించారు. ఈ సందర్భంగా యదవ పెద్దాలు మాట్లాడుతూ కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవ జీవనానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. పూజ కార్యక్రమాలనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు. సాయంత్రం కృష్ణని ఆలయం దగ్గర ఎత్తుగా ఉట్టి కట్టి యవకులు పోటీపడి వాటిని కొడతూ ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో నక్కల పెదము త్తయ్య, నక్కల వెంకట నారాయణ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, నక్కల శేషయ్య, కొండేపి వెంకటే శ్వర్లు, యంపరాల హైమరావు, నక్కల వీర రాఘవ, మహిళలు, యవకులు పాల్గొన్నారు.



## సోమేపల్లిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి పూజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని సోమేపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామసమేత వేణుగోపాల స్వామి వాళ్లకు మేళ తాళాలతో వేదమంత్రాలతో ఘనంగా విశేష పూజలు ఆలయ అర్చకులు సుబ్రమణ్య శాస్త్రి తోగ్రామ ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పండుగ సందర్భంగా స్వామి అమ్మవార్లకు పరిమళ పుష్పాలతో అలంకరించి నూతన పట్టు వస్త్రములు ధరింప జే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో గ్రామం లోనిభక్తులతో పాటు ఇరుగుపొరుగు గ్రామాల నుండి కూడా వచ్చి స్వామివార్లను దర్శించుకోవడం చెప్పుకోదగిన విశేషం కారణము సోమేపల్లి గ్రామంలో మాత్రమే ఆలయం ఉన్నది. ఈ కార్యక్రమంలో స్వామి అమ్మవార్లను దర్శించిన భక్తులకు ఆలయ అర్చకులు సుబ్రమణ్య శాస్త్రి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు వచ్చిన భక్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. రాత్రికి ఉట్టిని కొట్టే కార్యక్రమం కూడా నిర్వహించారు.



## యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడి

కనిగిరి, మేజర్‌న్యూస్: పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దిన్ అన్నారు. మండలంలోని యడవల్లి, బడుగులేరు రైతు సేవ కేంద్రాలలో ఆత్మా సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగు చేస్తున్న పంటలలో తీసుకోవాల్సిన సమగ్ర పురుగుల యాజమాన్యం గురించి ఆయా గ్రామ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారి జైనులాబ్దీన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్‌లో సజ్జ, కంది, పెసర, వరి పంటలను ఎక్కువగా సాగు చేస్తున్నారని పురుగు మందులు వాడకం తగ్గించుకొని సహజ సిద్ధమైన పద్ధతుల పాటించడం వలన ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఖరీఫ్‌లో సాగుచేసిన సజ్జ, కంది, వరి, నువ్వులు, మినుము, ఎండుమిర్చికి ఈనెల 31వ తేదీ వరకు పంటల బీమా చెల్లించడానికి ప్రభుత్వం వారు సమయం పొడిగించారని, ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు భీమా చెల్లించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడే సాహెబ్, వ్యవసాయ సహాయకులు ఎన్.మనోహర్, బి.నర్మదా, టీడీపి నాయకులు మన్నం సుబ్బయ్య, గార్లపాటి రమణయ్య, గోరెటి చెన్నయ్య, రైతులు పాల్గొన్నారు.

## మలబార్‌లో 'వ్యాన' ఆవిష్కరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన, ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ, వేడుక చేసుకునే అద్భుతమైన సరికొత్త రత్నాభరణాల సేకరణ 'వ్యాన'ను సగర్వంగా ఆవిష్కరించింది. ఏ రెండు రత్నాలు, ఏ ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరనే నమ్మకం నుండి ప్రేరణ పొందిన వ్యాన, మహిళల వ్యక్తిత్వం, వారి అంతర్గత బలం, స్వీయవ్యక్తీకరణకు ఒక ప్రశంసగా నిలుస్తుంది. వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును, వర్ణరం జితమైన శక్తివంతమైన రత్నాలను, 18, 22 క్యారట్ల బంగారంతో ఎంతో శ్రద్ధగా 'వ్యాన'ను సుందరంగా రూపొందించారు. ట్రెండీగా, బోల్డ్‌గా, సులభంగా ధరించగలిగే ఫ్లూయిడ్, తేలికైన సిల్హౌట్లు ఈ సేకరణలో ఉన్నాయి. వివిధ పాత్రల్లో, విభిన్న సంప్రదాయాల్లో సులభంగా ఒదిగిపోతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా సులభంగా మారుతున్న ఆధునిక భారతీయ మహిళలకు ఇవి సరైన ఆభరణాలు. మహిళల బహుముఖ ప్రజ్ఞకు ప్రతి ఆభరణం ఒక ప్రతిబింబం, అంతేకాకుండా సొగసైన, శక్తివంతమైన, నిస్సందేహంగా ప్రామా ణికమై నది. అంతర్గతంగా దాగియున్న శక్తికి ఒక ప్రశంసగా, తనదైన ప్రత్యేక మార్గంలో ప్రకా శిస్తూ సంప్రదాయాన్ని గౌరవించే స్త్రీ గొప్పత నానికి 'వ్యాన' నిదర్శనంగా నిలబడుతుంది. ఈ ఫెస్టివల్లో భాగంగా, వినియోగదారులు అన్ని రకాల రత్నాలు, అస్కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7వ తేది వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. నియమ నిబంధనలు వర్తిస్తాయి.



## పామూరు ఆసుపత్రి డైరెక్టర్‌గా దేవరపు రమణమ్మ

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రన్న సహకారంతో పామూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా దేవరపు రమణమ్మ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మొక్క అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపు మాల్యాద్రి చౌదరి, నుచ్చుపోత మాజీ సర్పంచ్ దేవరపు అధిలక్షమ్మ, బొల్లా మున్నీ, ఇర్రి రమణమ్మ, మోరుబోయిన సుశీల, ధరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## అయ్యవారిపల్లిలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అవగాహన క్యాంపు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో శనివారం పిసిపల్లి అక్షరాస్యత విభాగం జన సురక్ష అవగాహన శిబిరం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత సాధించి బ్యాంకు ఖాతాలు తెరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో అయ్యవారిపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, పిసి పల్లి కౌన్సిలర్స్ ఏ.రాజశేఖర్, కళాజాత బృందం, బాసు శ్రీనివాసులురెడ్డి, చీమలదిన్నె రవీంద్రబాబు, బోడా ఆంజనేయులు, బోడా విష్ణుప్రియ, బాసు క్రిష్ణవేణి, బందారు సంపతమ్మ, చీమలదిన్నె కుమారి, కామినేని శాంతమ్మ, తాతిరెడ్డి రాజ్యలక్ష్మి, కామినేని పద్మ, బోడా సుమతి, రేగలగడ్డ వరమ్మ, ఆదిలక్ష్మమ్మ, బోడా విజయలక్ష్మి, పత్తిపాటి ఆదిలక్ష్మమ్మ, సుబ్బమ్మ, బోడా రాగమ్మ, మన్నం సాయి, బందారు రాజా, పత్తిపాటి రోశయ్య, దొడ్డా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## గౌత లచ్చన్న 116వ జయంతి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు సర్దార్ గౌతు లచ్చన్న116వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా లచ్చన్న చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమం లో మండల గౌడ సంఘం అధ్యక్షులు అనగాని ఏడుకొండలు,సెక్రెటరీ ఆరెపల్లి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా అర్బన్ మాజీ గౌడ సంఘ అధ్యక్షులు పీట సుబ్బారామయ్య,భట్టిప్రోలు మండల తెలు గుదేశం పార్టీఅధ్యక్షులు వాకా ఆనంద శేష బాబు,ఎర్రగళ్ల సాంబయ్య,గుర్రం నాని,మోర్ల సత్యనారాయణ,శౌంతి సుబ్బారావు,కేసన కృష్ణయ్య,ప్రముఖ న్యాయవాది కేసన రామస్వామి,చెన్ను నాగమల్లేశ్వరరావు,తాతా సాయి బాబు,ఈడే భాస్కర రావు,తాతా సుబ్బారావు,తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలకు ప్రజలు, ముఖ్యంగా యువత బానిసలు కారాదని నిజాంపట్నం ఎస్సై కె .తిరుపతిరావు తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం నిజాంపట్నం బస్టాండ్ సెంటర్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కి ఎంతో భవిష్యత్తు ఉందని మత్తులో మీ బంగారు భవిష్యత్ పాడు చేసుకోవద్దని ఎస్ఐ సందేశాన్ని ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయాలు చేసిన లేక సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## నేర నియంత్రణపై అవగాహన

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గోకరాజు నల్లి బోయిన వారి పాలెంలో చందోలు ఎస్సై వెంకట శివకుమార్ స్థానిక గ్రామస్తులకు నేర నియంత్రణపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో యువత చెడు దారిన పట్టకుండా గ్రామస్తులు అందరూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వాడకంపై నిఘా ఉంచాలన్నారు. ఎలాంటి సంఘ విద్రోహక అవాంఛనీయ చర్యలు చేపట్టడానికి వీలు లేదని ఎస్సై తెలిపారు. అదేవిధంగా సెల్‌ఫోన్ మూలంగా ఎక్కువ గా సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, సైబర్ నేరాలపై అందరూ దృష్టి సారించాలని ప్రజలకు వివరించారు. మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ఎస్ఐ వెంట ట్రైనింగ్ ఎస్సై రాజ్యాలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువలోకి దూసుకెళ్లిన కారు

కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం గణపవరం రోడ్లోని బాపయ్య కోట్టు ఎదురు గా ఉన్న పాతూరు వంతెన వద్ద పాతురు నుంచి వస్తున్న మహేంద్ర వాహనం ఈ రోజు ఉదయం అదుపు తప్పి ఇసుక ఛానల్ లోకి దూసుకుపోయింది.



ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ జరగనందున స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు, ఆ వంతెనకు ఇరువైపులా గోడలు లేనందున తరచు ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.కావున సంబంధిత నాయకులు, అధికారులు ఈ వంతెన సమస్య ను పరిష్కారిస్తారని వారు కోరుతున్నారు

## 23వ రోజు కామాక్షమ్మ వారి శ్రావణ మాస పూజలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం 23వ రోజు శనివారం కోట వెంకట నాగరాజన్- లక్ష్మీ రేఖ దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ తదుపరి సత్సంగము జరిగినది. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడు తూఅష్టలక్ష్మిలుగా పూజిస్తూ ఆ అమ్మను వరలక్ష్మి అంటారు. ధనలక్ష్మి,ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయ లక్ష్మి,ఆదిలక్ష్మి,సంతాన లక్ష్మి , గజలక్ష్మి,విద్యాలక్ష్మి ఎవరెవరు ఏ వరాలు కావాలంటే ఆ వరాలు ఇచ్చే తల్లి కనుక ఆమెను వరలక్ష్మి అని పిలుస్తారనిఅరుణ



కుమారి తెలిపారు. ఇల్లాలు సాయం సంధ్యా సమయంలో నిద్రించరాదు,తల దువ్వరాదు,భోజనం చేయరాదు, లక్ష్మీ ఇంటి నుంచి వెళ్ళిపోతుందన్నారు. అమ్మ ఇంటిలో కొలువై ఉండాలంటే మంచి సద్గుణాలు కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో



మాటూరు స్వరూప, గృహలక్ష్మి, మద్దుల నలిని, ఎండురి సూర్యప్రభ,మానేపల్లి ధనలక్ష్మి,తూనుగుంట్ల వాణి,బొమ్మిశెట్టి వాణి, బూరెల ధనలక్ష్మి, గౌతమి,సుజాత,కన్యాకుమారి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిఐటియు గిద్దలూరు మండల ఎనిమిదవ మహాసభ స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు బి.నరసింహులు, ఈ.సాయి లక్ష్మి, ఎస్కె నూర్జహాన్, ఎం.మురళి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ఉద్యోగులకు, కార్మికులకు, స్కీం వర్కర్లకు అనేక రకాల హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీమవర్కర్లను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్, ప్రమాద బీమా తదితర చట్టపరమైన హక్కులు కల్పించట్లేదని అన్నారు. అసంఘటితరంగా కార్మికులైన ఆటో వర్కర్స్,



ముఠా కార్మికులు, స్కూల్ బస్ వర్కర్స్ కి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఐ.చంటయ్య, వివోఏ సంఘం నాయకులు పి పార్వతి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.శ్రీను, స్కూల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.మేరీ, స్కూల్ బస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.పిచ్చిరెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి.విశ్రాంతమ్మ, మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం నాయకులు ఏ.కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: నిన్న స్వాతంత్ర దినోత్సవ రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ఆనందదాయకమని మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానైట్ సౌపాటి అన్నారు. శనివారం



నిజాంపట్నం నుంచి గుంటూరు వెళ్లే బస్సు దగ్గర ముఖ్యమంత్రి చంద్రబాబు,శాసనసభ్యులు నరేంద్ర వర్మ చిత్రపటాలకి పాలాభిషేకం చేసి మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎప్పుడు మహిళల పక్షాన ఉంటూ మహిళలు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ముందుండాలని ఆకాంక్షిస్తుంది. ముఖ్యమంత్రి బాబు ఆనాడు మహిళల కోసం డ్వాక్రా పథకాన్ని మహిళలు ఆర్థికంగా స్థిరపడాలని ఉద్దేశంతో ప్రారంభించిన ఈ పథకం వలన ఈరోజు స్త్రీలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ పోషణకు, వ్యవసాయ పెట్టుబడులకు సహాయాన్ని అందిస్తున్నారు. అదేవిధంగా ఈరోజు స్త్రీ శక్తి – మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనేది మహిళలకు రవాణా సౌకర్యం మాత్రమే కాదు వారికి ఆర్థిక భారం తగ్గించి స్వయం ఆధార జీవనానికి బాటలు వేసే కార్యక్రమమని, మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం. స్త్రీ శక్తి పథకం ద్వారా విద్యార్థినులు, ఉద్యోగినులు, కూలీ మహిళలు ఎలాంటి ఖర్చు లేకుండా సురక్షితంగా బస్సులలో ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. అనంతరం మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఉచిత టికెట్ తీసుకొని బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంకు బియ్యం

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఇందిరానగర్ లోని ఒక నిరు పేద కుటుంబం కు 10 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుబ్ ,హైదరాబాద్ సుభాని,షేక్ జానిభాషా, షేక్ సమీర్,షేక్ సమీర్,షేక్ గపూర్ తదితరులు పాల్గొన్నారు,





## గోశాలకు దాణా వితరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా హరిహర గోశాల నందు గోవులకు తొమ్మిది వేల రూపాయల విలువైన దాణా వితరణ జరిగింది. సకల ఔషధ గుణాలు కలిగిన గోవును కామధేను అంటారని అటువంటి కామధేయమును రక్షించుకొనవలసిన బాధ్యత అందరి మీద ఉందని దీనిని ఒక బాధ్యతగా ప్రతి పౌరుడు గుర్తెరగాలని రోటరీ అధ్యక్షులు బాచిన శశిధర పూర్ణచంద్రరావు అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి హరిప్రసాద్, తమన శ్రీనివాసరావు, చుండూరి మురళి సుధాకర్, గోశాల నిర్వాహకులు సుబ్బారావు, గూడా లక్ష్మీరెడ్డి, పాల్గొనడం జరిగింది



## రాజకీయ విలువలు గల వ్యక్తి బ్రహ్మానందరెడ్డి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాజకీయ విలువలు కలిగిన వ్యక్తి అట్ల బ్రహ్మానందరెడ్డి అని కేర్ మినిస్ట్రీస్ అధ్యక్షులు మోపర్తి జాన్ అన్నారు.మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ అట్ల బ్రహ్మానందరెడ్డి 5 వర్ధంతి పురస్కరించుకుని కర్లపాలెం బ్రహ్మానందరెడ్డి స్వగృహం వద్ద ఉన్న ఆయన విగ్రహంకు పూలమాలలు వేసి కేర్ మినిస్ట్రీస్ అధ్యక్షులు మోపర్తి జాన్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మోపర్తి జాన్ మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీ యాలు చేయడం వల్ల ఆయన ఇచ్చిన స్ఫూర్తితో పనిచే స్తున్నామన్నారు. నివాళులు అర్పించిన వారిలో పిట్ల వసం తరెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి, అట్ల కోటిరెడ్డి, పెదనాగ రాజు,అజీమ్ ఖాన్ ,తాజ్,అగ్గిరాముడు తదితరులు ఉన్నారు.



## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని గోకరాజు నల్లిబోయినవారిపాలెం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమ ంలో గ్రామంలోని పెద్దలు పిల్లలు అందరూ ఎంతో కోలాహ లంగా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే ఆనందబాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలం,వేమూరు గ్రామానికి చెందిన కొండముడి కరుణాకరరావు చికిత్స కొరకు వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్లులను అలాగే అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్న వేమూరు మరియు కోడిపర్రు గ్రామానికి చెందిన నలుగురు వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపిం చారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో కొండముడి కరుణాకరరావు కు రూ2,50,000 లు రియంబర్స్మెంట్ చెక్కుల రూపంలోవేమూరు గ్రామంకు చెందినపిల్లి ఆంజ నేయ ప్రసాద్ కు రూ 1,08,368 లు 3.వేమూరి సరబండి కి రూ 65, 641లు దుర్గం గోపీచంద్ కు రూ 50,700 లు కోడిపర్రు గ్రామానికి చెందిన చెప్పిన మేసేజ్ కూడా పెట్టారుగోవతోటి జ్యోతి కి రూ 19,382 లు మొత్తం రూ 4,94,091లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి మరియు చెక్కుల రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు శాసనసభ్యులు ఆనం దబాబు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ విజయబాబు,గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ ఉత్పత్తి రంగంలో సేవలు అందించిన ఐఓ ఎఫ్ఎస్ అధికారికి ఉత్తమ అవార్డు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రక్షణ ఉత్పత్తి రంగంలో విశేష సేవల ందించిన 2012 వ బ్యాచ్ ఐఓఎఫ్ఎస్ అధికారి గాదే నాగేంద్ర రావుకు ఉత్తమ అవార్డు లభించింది. నిజాంపట్నం మండలం గరువుపాలెం కు చెందిన ఆయన ప్రస్తుతం భారత ప్రభుత్వ రక్షణ రంగ సంస్థ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ ఫైనాన్స్ విభాగంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ శివ శంకర్ ప్రసాద్ ఈ అవార్డును అందించారు. ఈయన తండ్రి విశ్రాంతి వీఆర్వో గాదె శేషగిరిరావు ఈయనకు అవార్డు రావడం గరువుపాలెం గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.



## కూటాగుండ్ల గ్రామంలో పర్యటించిన చిట్యాల

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటాగుండ్ల గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయ్ భాస్కర్ రెడ్డి తన నాయనమ్మ స్వగ్రామం లో పర్యటించారు. ఈ సందర్భంగా తాను ఆ ఊరి గ్రామస్థులతో సరదాగా ముచ్చటించారు, అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగనన్న హయాంలో జరిగిన సంక్షేమ పాలనకు ఇప్పటి కూటమి పాలనకు ఉన్న వ్యత్యాసం గురించి ఆ గ్రామ నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. జగనన్నను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ పంచాయతీ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మమేకం అయ్యి గ్రామ నాయకులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల నాయకులు, కూటగుళ్ల గ్రామపంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం విఫలం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మ రించి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైనట్లు వైసిపి నాయకులు అన్నారు. వైసిపి అధిష్ఠానం పిలుపుమేరకు బాబుష్యూరిటీ మోసం గ్యారెంటీపై మండలంలో ఉప్పలపాడు, పెదరాజుపాలెం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను కలిసి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో అమలుచేయలేని పథకాలు ప్రకటించి అధికారం చేపట్టిన తరువాత సంక్షేమ పథకాలు అమలుచేయకుండా కాలయాపన చేస్తున్నారని కూటమి ప్రభుత్వం రాష్ట్రప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నదని అన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్,వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మిత్తికేల గురవయ్య,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం చెన్నై తెలుగు యాదవ సంక్షేమసంఘం అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలానికి చెంది స్థానికంగా ఉంటున్న పలువురు యాదవులు శ్రీకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం యాదవ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకుని కృష్ణాష్టమి వేడుకలు ముగించారు. అదేవిధంగా మండలంలోని సి.నాగుల వరం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా జడ్పిటిసి మేకల శ్రీనివా సులు యాదవ్, పలువురు యాదవ యువజన సంఘం నాయకులు పలువు రు పాల్గొని కేక్ కటింగ్ చేసి పంచుకుని శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తాళ్లూరు, ముండ్లమూరులను ప్రకాశంలో కలపాలి



దర్శి, మేజర్‌న్యూస్: ముం డ్లమూరు తాళ్లూరు మండలం ప్రకాశం జిల్లాలోని కొనసా గించాలని ఆ రెండు మండలాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం కూడా తాళ్లూరు ముళ్ళమూరు మండలాలు ఒంగోలు రెవిన్యూ డివిజన్ పరిధిలోనే ఉన్నాయని దర్శి కురిచేడు దొనకొండ మండలాలు కనిగిరి పరిధిలో ఉన్నాయని ప్రజల సౌలభ్యం కోసం ఈ విధంగా ఏర్పాటు చేశారని అదే మాదిరిగా తాళ్లూరు ముండ్లమూరు మండలాల్లో ప్రకాశం జిల్లాలోని కొనసాగించాలని టిడిపి నాయకులు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ లలిత్ సాగర్, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావులకు వినతి పత్రం అందజేశారు. తాళ్లూరు ముండ్లమూరు మండలాలకు జిల్లా కేంద్రమైన ఒంగోలు 50 కిలోమీటర్ల దూరంలో ఉందని మార్కాపురంలో కలిపితే 100 కిలో మీటర్ల పైన వస్తుందని ప్రజల సౌలభ్యం కోసం ఈ రెండు మండలా లను ప్రకాశం జిల్లాలోని కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు మానం రమేష్, సోమేపల్లి శ్రీను ఓబుల్ రెడ్డి, తాళ్లూరు, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు ఎం.వెంకటేష్ రెడ్డి, కూరపాటి శ్రీను పౌలు మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకట్రావు, బేతపూడి రామారావు, రెండు మండలాలకు చెందిన నాయకులు డాక్టర్ లక్ష్మీ దంపతులకు వినతి పత్రం అందజేశారు.



## బిల్లుల పరిష్కారంపై అధికారులతో ఎమ్మెల్యే బిఎన్ సమావేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో 2014-2019 సంవత్సరాలలో పెండింగ్ లో వున్నా ఎన్ఆర్ఇజిఎ బిల్లుల మీద బాధితుల పరిష్కార కోసం అధికారులతో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జోసెఫ్, పంచాయతీ రాజ్ అధికారులు, ఎంపీడీఓలు, ఏపిఓలు, మండల పార్టీ అధ్యక్షులు, సెక్రటరీలు, వర్కింగ్ ప్రెసిడె ంట్లు, బిల్లులు రాని బాధితులు తదితరులు పాల్గొన్నారు.



## బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ'

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు శనివారం పుల్లలచెరువు మండల కేంద్రంలో గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్ఆర్‌సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పుల్లలచెరువు గ్రామంలోని బిసి కాలనీలో ఇంటింటా పర్యటించి చంద్రబాబు మోసాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా నాయకులు క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించి స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ వైయస్ఆర్‌సీపీ నాయకులపై దాడులు, అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కూటమి నాయకులు చేస్తున్న అరాచకాలు, దాడులపై పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. కేసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని.. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మో హన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్ని విషయాలలో మనకు ముందుంటారని తెలిపారు. కూటమి అరాచకాలను, దాడులను ఎప్పటికప్పుడు సోషల్‌మీడియా ద్వారా ఖండించాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, జానకి రఘు, సత్తి రెడ్డి, కోటిరెడ్డి, ఆయా విభాగాల అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న దేవస్థానం ఈవో, అర్చకులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఒంగోలులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు ఉత్తమ సేవా పురస్కారాన్ని త్రిపురాంతకేశ్వర బాలా త్రిపుర సుందరిదేవి ఆలయ కార్యనిర్వాహధికారి అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి అందుకున్నారు.



## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం జరిగాయి. మండలంలోని మేజర్ పంచాయతీలో ఒకటైనటువంటి ఉప్పుగుండూరు గ్రామంలో శ్రీకృష్ణ యాదవ్ సత్రం బడి సెంటర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఉదయాన్నే స్వామివారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులచే పూజలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచారు. గ్రామ ప్రజలందరికీ స్వామివారి అన్నదానాన్ని ఘనంగా జరిపారు. సాయంత్రం వేళ యువత కుట్టు కొట్టే కార్యక్రమాల్లో ఉల్లాసంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారుల నాట్య ప్రదర్శనలతో ఉల్లాసంగా సాగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం: ఎస్ఐ



పంగులూరు, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలు వంటి వ్యసనాలతో కుటుంబాలు నాశనం అయిపోతున్నాయని, యువత ముందుకు వచ్చి మాదకద్రవ్యాలు వ్యతిరేకంగా పోరాడాలని జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు అన్నారు. మండలంలోని రేణింగవరం సెంటర్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై వినోద్ బాబు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు మీకు తెలిస్తే పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. కష్టపడిన సొమ్ముతో మీకుటుంబాల పోషణకు, పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ఉపయోగించాలి తప్ప డ్రగ్స్ వ్యామోహంలో పడి కుటుంబాలను రోడ్డును పడవేసి పిల్లల భవిష్యత్తు నాశనం చేయొద్దు అన్నారు. గ్రామస్తులతో కలిసి మానవహారం ఏర్పడి డ్రగ్స్ వద్దు మంచి జీవితాలకే మా ఓటు అంటూ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన లయన్స్ క్లబ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలోని ప్రముఖ ఆంధ్ర హై స్కూల్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్లో అత్యధిక మార్కులు సాధించినటువంటి విద్యార్థులు అందరికీ మొమెంటోలు అందించడం జరిగినది. అలాగే రెండవ, మూడవ బహుమతులు గెలుచుకున్న వారికి క్లబ్బు సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షులు పార్థసారథి జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లక్ష్మణ స్వామి, కోశాధికారి నందకుమార్, క్లబ్బు పూర్వ అధ్యక్షులు పబ్లిశెట్టి జనార్ధన్, పల్లపు సుబ్బయ్య, తమ్మన ఆంజనేయులు, మిరియాల కృష్ణమూర్తి, బియ్యపు విజయ్, కోడూరు కిషోర్, బియ్యపు శంకరరావు, గోపి, శ్రీనివాస్, సతీష్, క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపోలో తప్పిపోయిన బాలుడు

### గంట వ్యవధిలోనే బాలుడ్నీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వివరాల్లోకి వెళితే ఒంగోలు విజయనగర కాలనీకి చెందిన అన్నంపల్లి గురవయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఒంగోలు అన్నవరపాడులోని ఓ వివాహానికి హాజరయ్యారు. అనంతరం ఆటోలో ప్రయాణించి ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సు ఎక్కించేందుకు వచ్చారు. బంధువులను బస్సులో ఎక్కించిన అనంతరం తిరిగి వస్తుండగా గురవయ్య తన ఐదు సంవత్సరాల కుమారుడు అన్నంపల్లి తేజస్ చెయ్యి పట్టుకొని తీసుకువస్తున్నారు. అదే సమయంలో బాలుడు చెయ్యి వదిలి, తల్లిదండ్రులు చూసేలోపు బస్సుల మధ్యలో నుంచి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు ఒకవైపు, బాలుడు మరోవైపు వెళ్లడంతో పిల్లవాడు కనిపించకుండా పోయాడు. ఈ సమాచారాన్ని డయల్ 112 తెలియజేశారు. డయల్ 112 పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది వెంటనే స్పందించి తక్షణమే ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌కు ట్రాఫిక్ పోలీసులకు తెలియజేశారు. వెంటనే స్పందించిన తాలూకా సీఐ విజయ్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ మాలాద్రి, ఏఎస్ఐ హనుమంతరావు, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడి సీసీ కెమెరాలను పరిశీలించగా బాలుడు బస్సుల మధ్యలో నుండి వెళ్లినట్టు గుర్తించారు. ట్రాఫిక్ ద్విచక్ర వాహనాల పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా సమాచారానికి తెలియజేస్తూ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకటం ప్రారంభించి, లక్కీ షాపింగ్ మాల్ ఎదురు ఉన్న సోనీ షాప్ వద్ద బాలుడిని గుర్తించారు. కేవలం ఒక గంటలోనే బాలుడిని గుర్తించి, తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా అప్పగించారు. తమ బాబును క్షేమంగా తమ వద్దకు చేర్చిన పోలీసు అధికారులకు బాలుడి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తప్పిపోయిన బాలుడిని త్వరగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన తాలూకా సీఐ విజయ్ కృష్ణ, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ మాలాద్రి, ఏఎస్ఐ హనుమంతరావు, కానిస్టేబుల్ జాబీర్‌లను జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# మంత్రి స్వామికి ప్రత్యేక అభినందనలు

- అత్యధికంగా జిల్లాకు ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్ రూ.6కోట్లు మంజూరు
- దళిత నేత నీలం నాగేంద్రరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్: అత్యధికంగా ప్రకాశం జిల్లాకు ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్ రూ 6 కోట్లు మంజూరు చేయించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామికి దళిత నేత నీలం నాగేంద్రరావు అభినందనలు తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్‌ను దళిత నాయకుల డిమాండ్‌తో ఎట్టకేలకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు అప్పటికప్పుడు రిలీఫ్ ఇచ్చి ఆదుకోవలసిన ప్రభుత్వాలు బాధితుల సహనాన్ని పరీక్షిస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీలు హత్యకు గురైన ఘటనలలో ప్రత్యేక పరిస్థితులలో రూ.10లక్షలు పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నిర్ణయం తీసుకున్న అమలు కావడం లేదన్నారు. తాము అనేకసార్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని కలిసి ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశామన్నారు. అలాగే సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లావణ్య వేణిని కలిసి కూడా రిలీఫ్ ఫండ్స్ పై ఫిర్యాదు చేశామన్నారు. ఎట్టకేలకు సుమారు ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్ 90 కోట్లు మంజూరు కావలసి ఉండగా 28 కోట్ల 30 లక్షల రూపాయలు రిలీఫ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దళిత నాయకుల డిమాండ్ మేరకు మంజూరు చేయించారు. ఈ రూ 28 కోట్ల 30 లక్షల రూపాయలు రాష్ట్రంలోని 26 జిల్లాలకు మంజూరు చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు డైరెక్ట్‌గా బాధితుల అకౌంట్లో ఈ రిలీఫ్ ఫండ్‌ను జమచేయాలి రాష్ట్రవ్యాప్తంగా మంజూరు అయిన ఈ రిలీఫ్ ఫండ్స్‌లో అత్యధికం ప్రకాశం జిల్లాకు ఆరు కోట్ల రూపాయలు రెండవ స్థానంలో బాపట్ల జిల్లాకు రెండు కోట్ల 62 లక్షల 60 వేలు మూడవ స్థానంలో గుంటూరు జిల్లా 2 కోట్ల 19 లక్షల 53 వేల 750 రూపాయలు మంజూరు అయినవి కనిష్టంగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు 7 లక్షల 80 వేలు తరువాత స్థానంలో అన్నమయ్య జిల్లాకు 25 లక్షల 57 వేలు మంజూరు అయ్యాయి. వీలైనంత త్వరగా ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేయించాలని శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

# సమాజ సేవకు శర్మ కళాశాల పూర్వ విద్యార్థుల పునరంకితం




ఒంగోలు, మేజర్‌న్యూస్: గుడ్ హార్ట్స్ పేరుతో ఏర్పడిన శర్మ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక స్థానిక మౌర్య హోటల్ లో జరిగింది. సమాజ సేవకు పునరంకితం కావాలని వారు పిలుపునిచ్చారు. ముందుగా సీతారాంపురంలో ఏర్పాటు చేశారు వారి గురువుగారైన ఎన్ఎస్ ఈశ్వరప్రసాద్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. తాము చదివిన శర్మ కళాశాలలో కొద్దిసేపు గడిపారు. అనంతరం మౌర్య హోటల్లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా డాక్టర్ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇటీవల మరణించిన పూర్వ విద్యార్థులైన ఆర్ మార్క్స్, యాదల సుబ్బారావు లకు నివాళులు అర్పించారు. సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థులందరూ వారి వారి అనుభవాలను పంచుకున్నారు. ఆత్మీయంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల వివిధ హోదాలలో పనిచేసి పదవి విరమణ పొందిన బెజ్జం సుబ్బారావు, నాగేశ్వరరావు, ఆర్. వెంకటేశ్వర్లు, కే. వెంకటేశ్వర్లు, సౌజన్య కుమార్, సుకుమార్ బాబు, పోలయ్యలకు సన్మానం చేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవకు అంకితం కావాలన్న ఉద్దేశంతో నిర్మాణాత్మకంగా పనిచేసేందుకుగాను కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులుగా పల్నాడు డిఆర్ఓ ఏకా మురళి, ఉపాధ్యక్షులుగా కత్తి కళ్యాణ్, కార్యదర్శులుగా కొమ్మూరి రవిచంద్ర, కే.దేవసహాయం, కోశాధికారిగా యాతం శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వి.భక్తవత్సలం, వై. చెన్నయ్య, ఆడిట్ కమిటీ సభ్యులుగా వెంకటస్వామి, యు. ఆనంద్, గౌరవ సలహాదారులుగా ధారా వెంకట్రావు, చెల్లి ప్రసాద్, పిడుగురాళ్ల సుబ్బారావు, ఎస్ రాజారావు, బెజ్జం సుబ్బారావు, సుధీర్ బాబు, లీగల్ అడ్వైజర్‌గా యాదవ కిషోర్ బాబులను ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులతో గోవాడ రమేష్ బాబు ప్రమాణం చేయించారు. శర్మ కాలేజీలో తమతో పాటు చదువుకుని ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారికి సహాయం చేయాలని, అంతేకాక పలు సామాజిక కార్యక్రమాలను సత్వరం చేపట్టాలని ఇందుకోసం భవిష్యత్తు నిధిని సమకూర్చుకోవాలని సమావేశం నిర్ణయించింది.

## రైతు సంబరంలో మండల నాయకులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శిలో జరిగినటువంటి రైతు సంబరం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు సంబరం కార్యక్రమం సందర్భంగా ట్రాక్టర్‌ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ట్రాక్టర్లతో దర్శి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కైపు రామకోటి రెడ్డి, పిన్నిక రమేష్ బాబు, ఐ.శ్రీనివాస్ రెడ్డి, గొల్లపూడి వేణుబాబు, రాచకొండ వెంకట్రావు, కళ్యాణ్ చక్రవర్తి, వి.సుబ్బయ్య, సమర, పుట్టా నరసింహారావు, కే.రామ లక్ష్మయ్య, డానీ తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి వెంకటేశ్వరరావు సేవలు సమాజానికి ఆదర్శం : వినుకొండ రాజారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :తెనాలి వెంకటేశ్వరరావు సేవలు సమాజానికి ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు అన్నారు. శనివారం తెనాలి పట్టణంలో ఆయనను మర్యాదపూర్వంకగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వెంకటేశ్వరరావు సినీ, రాజకీయ ప్రముఖులకు, సాక్షాత్తూ సీఎం చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి తగ్గట్టుగా ప్రత్యేక విధానంలో పాదరక్షలు తయారు చేసి వారి మన్ననలను పొంది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో బహిరంగ సన్మానం, అభినందనలు అందుకున్న వెంకటేశ్వరరావు ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హొటల్ రంగ నిపుణుడు బుల్లా సుధీర్, కొండేటి ప్రసాద్, పత్రా నవీన్, సన్నిపోగు జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసీల్దార్ భాగ్యలక్ష్మికి అభినందన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల తహసిల్దార్‌గా ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలకు సేవలు అందించడంలో ప్రతిభను కనపర్చినందుకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తమ తాసిల్దార్‌గా డి.భాగ్యలక్ష్మిని ఎంపిక చేసి 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ తాసిల్దార్ ప్రశంసా పత్రాన్ని అందచేయడం పట్ల మండల ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. తాసిల్దార్ ప్రమోషన్ పొందిన వెంటనే జిల్లాకు మారుమూల ప్రాంతమైన కొమరోలుకు తాసిల్దారుగా తొలి పోస్టింగ్ తీసుకున్న నాటినుండి నేటి వరకు మండల ప్రజలకు భూ సమస్యల పరిష్కారం విషయంలో, అలాగే సర్టిఫికెట్లను అందజేయడంలో స్థానిక సిబ్బంది సహకారంతో ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతూ, మండల ప్రగతిని జిల్లాలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా మెరుగైన సేవలు అందించినందుకు, ప్రభుత్వం గుర్తించి ఉత్తమ తాసిల్దార్‌గా ఎంపిక చేయటం పట్ల జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయ డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, సిబ్బంది నాయక్, రంగా, శ్రీవిద్య, విఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ట్రాక్టర్, బైకు ఢీ - వ్యక్తికి గాయాలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చదలవాడ గ్రామంలోని కుంభకర్ణ హెూటల్ వద్ద జాతీయ రహదారిపై ఇసుక ట్రాక్టర్ ను బైక్ ఢీకొని యువకుడికి గాయాలు ఆయన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గాయ పడిన వ్యక్తి ఒంగోలుకు చెందిన పాతూరి మార్తబాబుగా గుర్తించారు. గాయపడిన వ్యక్తిని వైద్య సేవలు నిమిత్తం ఒంగోలు హాస్పిటల్‌కి తరలించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరు, నాగంబొట్లపాలెం, బొద్దికూరపాడు పలు గ్రామాల్లో ప్రతి గృహంలో కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తమ పిల్లలకు శ్రీకృష్ణుడు, గోపికమ్మల వేషధారణలు వేసి తమ ఇండ్లలోకి నడిచి వస్తూ ఉంటే సాక్షాత్తు చిన్ని కృష్ణుడే తమ ఇంటిలో తిరుగుతున్నట్లుగా గృహిణిలు భావిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఇలపావులూరులో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ'

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం ఇలపావులూరు గ్రామంలో బాబు షూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది,.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున హాజరయ్యారు. నాగార్జున మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసింది కనుక, గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ఈ మోసాల్ని తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను తెలియపరిచే క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, నల్లూరి రామచంద్రరావు, గ్రామ సర్పంచ్ పులి రవణమ్మ రత్తయ్య, హరిబాబు, సుబ్బారావు, చందు, వాసు, అఖిల్, త్రిలోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిలుకూరి వారి దేవర ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు



పంగులూరు, మేజర్ న్యూస్: చిలుకూరి వారి దేవర శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆలయ ప్రతిష్ట మహెూత్సవ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం నిత్యార్చనలు, ఆవాహన పూజ, దేవతా హెూమాలను చిలుకూరి వంశస్థులు పిల్లలపై కూర్చుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి అమ్మవారి విగ్రహాలకు పంచామృత స్నానం, పంచగవ్యాధి వాసనలు, అది వాస హెూమాల్ని నిర్వహించారు. సాయంత్రం మేళ తాళాలతో ఖడ్గ వీరంగా ప్రదర్శనతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భద్రకాళి వీరభద్ర స్వామి వారి విగ్రహాలకు ధాన్యాధివాసం చేశారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది చిలుకూరు వంశస్థులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ ప్రతిష్ట, స్వామివారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ చిలుకూరి వీరరాఘవయ్య, చిలుకూరి రామాంజనేయులు, తదితరులు తెలిపారు. చిలుకూరి వంశస్థులు, వారి ఆడపడుచులు, గ్రామస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేడు చీమకుర్తిలో శ్రీ కృష్ణ మందిర నూతన విగ్రహా ప్రతిష్ట మహెూత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మెయిన్ రోడ్, శివాలయం గుడి ప్రక్కన, సెంటర్లో 17వ తేదీ ఆదివారం ఉదయం 10:15 గంటల నుండి 11:30 గంటలలోపు శ్రీ వైఖానస ఆగమోక్త విదానంగా కార్యక్రమాలను నెల్లూరు జిల్లా, అన్నారెడ్డి పాలెం గ్రామానికి చెందిన డాక్టర్ పరాంకుశం అనంత పద్మనాభ ప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ మందిర నూతన విగ్రహా ప్రతిష్ట మహెూత్సవాలు అంగరంగ వైభవముగా జరగనున్నాయి. మధ్యాహ్నాం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, కావున శ్రీ కృష్ణ మందిర నూతన విగ్రహా ప్రతిష్ట మహెూత్సవంలో భారీగా భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని శ్రీ కృష్ణ మందిర ఆలయ కమిటీ కోరారు.

## ఓట్ల దొంగతనంపై ఒంగోలులో రేపు కాంగ్రెస్ క్యాండిల్ ర్యాలీ

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల కమిషన్ బిజెపితో కుమ్మక్కై ఓట్ల దొంగతనానికి పాల్పడు తున్నందుకు నిరసనగా దేశవ్యాప్తంగా ఈనెల 18వ తేదీన క్యాండిల్ ర్యాలీ నిరసనల్లో భాగంగా ఒంగోలులో రేపు పెద్ద ఎత్తున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒంగోలులో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ బిజెపితో కలిసి ఒక బీహార్ రాష్ట్రంలోనే 65 లక్షల పైగా ఓట్లను తొలగించిందని, అలాగే దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని ఆయన అన్నారు. ఒక్కొక్క పార్లమెంట్ స్థానంలో లక్ష ఓట్లకు పైగా పోలింగ్ అనంతరం డిజిటల్ ఓటర్ లిస్టులో చేరుస్తున్నారని ఒక్కొక్క అసెంబ్లీకి 25,000 వేలకు పైగా ఓట్లను చేర్చి బిజెపి గెలుపుకు దోహద పడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ వెలికి తీసిన ఈ అతిపెద్ద ఓట్ల కుంభకోణంపై ఎలక్షన్ కమిషన్ సమాధానం చెప్పలేక డొంక తిరుగుడుగా మాట్లాడుతుందని , చివరకు సుప్రీం కోర్ట్ మొట్టికాయలు వేసిన ఏం చెప్పలేని స్థితిలో ఉందని,ఓట్ల దొంగ మోడీ దిగిపొమ్మని ఈనెల 18వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు ఒంగోలు మిరియాల పాలెం సెంటర్ లోగల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ట్రంక్ రోడ్ మీదగా బాపూజీ కాంప్లెక్స్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సైదా తెలిపారు ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇదా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కేకేసి చైర్మన్ దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ కైపు కృష్ణారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలపర్తి విజేష్ రాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, తాతా శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్న రాజు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శీను, జిల్లా లీగల్సేల్ అధ్యక్షులు సుదర్శ రవి రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ అహ్మద్, రాష్ట్ర కేకేసి కార్యదర్శి సుధీర్ వర్మ, ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు ఇరిగినేని వెంకట నరసయ్య, షేక్ రవూఫ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత ఎన్నికల కంట్రోల్ బోర్డు చైర్మన్ బొడ్డు సతీష్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహేష్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా కంట్రోల్ బోర్డు సభ్యులు కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

### ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు



పొదిలి, మేజర్‌న్యూస్:కృష్ణాష్టమి వేడుకలు శనివారం మండలంలోని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక దర్శి రోడ్డు లోని శ్రీకృష్ణ గోశాలలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఉదయం నుండి భక్తులు పోటెత్తి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నాం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ప్రారంభించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో పిల్లలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. తొలుత కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథులుగా వచ్చిన దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమన, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్లను శ్రీకృష్ణ గో రక్షణ సమితి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.కృష్ణాష్టమి వేడుకల్లో భారీగా భక్తులు పాల్గొన్నారు.